


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 218 శనివారం 08 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు



- 'ఆత్మనిర్భర్ భారత్' కల సాకారానికి ఇదొక మూలస్తంభం
- సోషల్ మీడియాలో మరో కొత్త వీడియో విడుదల చేసిన మోదీ
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపు
- దేశంలోని నేతన్నల కుటుంబాలకు మద్దతివ్వాలని సూచన
- చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది

## ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి



- లోక్‌సభలో కేంద్రం స్పష్టం
- పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందన్న విదేశాంగ శాఖ
- పహల్గాం దాడికి బదులుగా కఠినమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపిన జైశంకర్

## ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య



- ఇది ప్రజల వాహనాలను నాశనం చేస్తోంది: రాహుల్
- ఈ 20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్
- వాహనాలు నాశనమవుతున్నాయని రాహుల్ మండిపాటు
- ప్రజల డబ్బును కేంద్రప్రభుత్వం లూటీ చేస్తోందని విమర్శలు




## రెండు రోజులు.. పిడుగులతో కూడిన వర్షాలు

**అమరావతి**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో 24 గంటల్లోపు వాయువ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండురోజులు రాష్ట్రంలో మేఘావృతమైన వాతావరణంతోపాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమ యంలో చెట్లు, పోల్స్ , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని సూచించారు. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40-50 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు తగి న జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోల వరం, విశాఖ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది




- మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
- చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం
- చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

**చీరాల**

బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా - మిగతా3లో



## భయపడొద్దు, నేనున్నాను

- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన



## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు

# ఏపీలో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజు



- 21 రోజుల్లోగా బాధితులకు న్యాయం అందించాలన్న అలాంటి లక్ష్యాన్ని కూడా ఈ ప్రభుత్వం విమర్శించడం మరింత బాధాకరం
- ఆ లక్ష్యం వెనుక ఉద్దేశం ఒక్కటే, దర్యాప్తులో జాప్యం ఉండకూడదు
- విచారణలో ఆలస్యం ఉండకూడదు. మహిళలు, చిన్నారులపై నేరాలను అత్యంత ప్రాధాన్యతతో వేగంగా విచారించాలి
- నేరం చేస్తే చట్టం వేగంగా, కఠినంగా స్పందిస్తుందనే భయం నేరస్తుల్లో ఉండాలి

**తాడేపల్లి**

"దిశ"ను ఉపసంహరించుకోవటంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను.. రాజకీయ ఈర్ష్యతో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకర మన్నారు. "మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి - మిగతా3లో



## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

# డీఎస్సీపై అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు

- అక్టోబరులో మరో నోటిఫికేషన్: పాఠశాల విద్యాశాఖ
- డీఎస్సీలో ఎంపికైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పోస్టు రానివారు వచ్చే డీఎస్సీకి బాగా చదవాలని విజ్ఞప్తి చేస్తున్నాం
- అక్టోబరులో మరో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్న తమీమ్ అన్సారియా




**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నిర్వహణపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలు, ఆరోపణలను అభ్యర్థులు ఎవరూ నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వ ఉన్నతాధికారులు మూడుసార్లు స్పష్టమైన వివరణ ఇచ్చినప్పటికీ, ఇంకా దుష్ప్రచారం సాగుతుండటంతో మరోసారి క్లారిటీ ఇస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంతోషి పార్వతి, వీవీవీ భాస్కర్ రెడ్డి అనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని వివరించారు. జోన్-1 ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో 2 ఖాళీలు ఉండగా, హోరిజాంటల్ రిజర్వేషన్ నిబంధనల మేరకే అర్హులైన అభ్యర్థికి కేటాయించామని, కడపకు చెందిన భాస్కర్ రెడ్డికి 68వ ర్యాంకురాగా, మొత్తం 8 ఖాళీల్లో చివరి పోస్టు హోరిజాంటల్ రిజర్వేషన్ కింద జూబో అభ్యర్థికి దక్కిందని కేస్ స్టడీలతో సహా వెల్లడించారు. డీఎస్సీ-2025ని -

మిగతా3లో

# ఏపీలో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజు'



-మొదటిపేజీ తరువాయి

సమస్యలకు పరిష్కారంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం "దిశ"ను తీసుకొచ్చింది. నేరం జరగకుండా నిరోధించడం నుంచి, నేరం జరిగితే వెంటనే స్పందించడం, బాధితులకు రక్షణ, వేగంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, చార్జిషీటు, ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వర న్యాయం వరకు ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించాం.

..దిశలో భాగంగా మహిళలు ప్రమాదంలో ఉన్నప్పుడు ఎస్ఓఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను 5 సార్లు షేక్ చేసినా నిమిషాల వ్యవధిలో పోలీసులు స్పందించే వ్యవస్థ తీసుకొచ్చాం. 1.51 కోట్ల మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. దిశ ద్వారా వచ్చిన 31,607 అత్యవసర కాల్స్‌ను అప్పట్లో మా ప్రభుత్వంలో పోలీసులు పరిష్కరించారు. 18 ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసును అందుబాటులోకి తీసుకొచ్చి 13,500 మందితో క్షేత్రస్థాయి భద్రత, రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించాం.

..900 ద్విచక్ర వాహనాలు, 163 నాలుగు చక్రాల వాహనాలతో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశం లేకుండా ఈ కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలకు ప్రాధాన్యం ఇస్తూ ఆరు నగరాల్లో ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేశాం. సత్వర విచారణ కోసం 13 ప్రత్యేక ఎస్ఓఎస్ కోర్టులు, 12 మహిళా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశాం. 2,17,467 మంది లైంగిక నేరస్తుల వివరాలతో ప్రత్యేక డేటాబేస్‌ను రూపొందించాం. అందుకనే దిశ విజయవంతగా మహిళలకు, చిన్నారులకు గొప్ప భద్రతా సేవలను అదించింది" అని వైఎస్ జగన్ వివరించారు.

"2017లో మహిళలపై నేరాల దర్యాప్తుకు సగటున 156 రోజులు పట్టగా, 2022 నాటికి అది 28 రోజులకు తగ్గించగలిగారు. 164 అత్యాచారం కేసులు, 378 లైంగిక నేరాల కేసుల్లో కేవలం 7 రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు చేశారు. తీవ్రమైన కేసుల్లో 51 శాతానికిపైగా నిందితులను 48 గంటల్లోపు అరెస్టు చేశారు. గతంలో డీఎన్ఏ నివేదికలకు నెలలు పట్టేది. దిశ ఫోరెన్సిక్ వ్యవస్థతో వాటిని రోజుల్లోనే అందించే పరిస్థితి తీసుకొచ్చాం. 214 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. మే 2024 నాటికి మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. వార్షిక సగటు కేసులు 14,338 నుంచి 10,426కు తగ్గాయి.

..ఇదీ దిశ ఇచ్చిన భరోసా. ఇవీ దిశ సాధించిన ఫలితాలు. అందుకే 19జాతీయ అవార్డులను మా ప్రభుత్వ హయాంలో "దిశ" గెలుచుకుంది. "దిశ" అనేది కాగితాల మీదున్న పేరు కాదు. ప్రమాదంలో ఉన్న మహిళ ఎస్ఓఎస్ నొక్కిన క్షణం నుంచి, నిందితుడికి శిక్ష పడే వరకు ఆమెకు అండగా ఉండే సజీవమైన మహిళా రక్షణ నెట్‌వర్క్. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం "దీఛీ (భారతీయ న్యాయ సంహిత) చాలు, దిశ అవసరం లేదు" అంటోంది. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎస్ఓఎస్ వ్యవస్థ, ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు, గ్రామ స్థాయి నుంచే మహిళా పోలీసులు, ప్రత్యేక పెట్రోలింగ్, లైంగిక నేరస్తుల డేటాబేస్, వేగవంతమైన ఫోరెన్సిక్ వ్యవస్థ, ప్రత్యేక ప్రాసిక్యూషన్, ప్రత్యేక కోర్టులు, నిర్ణీత సమయంలో దర్యాప్తు! న్యాయం అనే లక్ష్యానికి దీఛీ ప్రత్యామ్నాయం ఎలా అవుతుంది?

..మహిళలు, చిన్నారులపై తీవ్రమైన దారుణాలు జరిగినప్పుడు 7 పని రోజుల్లో పోలీసు దర్యాప్తు, ఛార్జ్‌షీట్ దాఖలైన తర్వాత 14 పని రోజుల్లో కోర్టు విచారణ పూర్తి చేసేలా దిశ ద్వారా తీసుకొచ్చిన ప్రభుత్వం కూడా వైయస్సార్‌సీపీదే. 21 రోజుల్లోగా బాధితులకు న్యాయం అందించాలన్న అలాంటి లక్ష్యాన్ని కూడా ఈ ప్రభుత్వం విమర్శించడం మరింత బాధాకరం. ఆ లక్ష్యం వెనుక ఉద్దేశం ఒక్కటే, దర్యాప్తులో జాప్యం ఉండకూడదు. విచారణలో ఆలస్యం ఉండకూడదు. మహిళలు, చిన్నారులపై నేరాలను అత్యంత ప్రాధాన్యతతో వేగంగా విచారించాలి. నేరం చేస్తే చట్టం వేగంగా, కఠినంగా స్పందిస్తుందనే భయం నేరస్తుల్లో ఉండాలి. అలాంటి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సింది పోయి.. వేగంగా న్యాయం అందించాలనే లక్ష్యాన్నే తప్పుపట్టడం మహిళలకు ఏ సందేశం పంపుతోంది?

..మహిళలు, చిన్నారులకు సకాలంలో న్యాయం జరగాలని కోరుకోవడమే ఈ ప్రభుత్వానికి అభ్యంతరమా?. "దిశ"ను ఉపసంహరించుకోవడం ద్వారా చంద్రబాబు ప్రభుత్వం నేరస్తుల్లో చట్టంపై ఉన్న భయాన్ని తగ్గిస్తోంది. బాధిత మహిళల్లో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. మహిళలు తమ రక్షణ కవచంగా భావించిన వ్యవస్థను లేకుండా చేస్తోంది. మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. దిశను రద్దు చేయడం కాదు.. రక్షించాలి. దిశను నిర్వీర్యం చేయడం కాదు.. మరింత బలోపేతం చేయాలి" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. బాధిత మహిళల్లో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. మహిళలు తమ రక్షణ కవచంగా భావించిన వ్యవస్థను లేకుండా చేస్తోంది. మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. దిశను రద్దు చేయడం కాదు.. రక్షించాలి. దిశను నిర్వీర్యం చేయడం కాదు.. మరింత బలోపేతం చేయాలి" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# డీఎస్సీపై అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు

-మొదటిపేజీ తరువాయి

అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు మొత్తం 12 రకాల భద్రతా విధానాలను అనుసరించామని కమిషనర్ తెలిపారు. ప్రైవసీ, టాంపర్ ప్రూఫ్ భద్రతా వ్యవస్థలోనే ప్రశ్నాపత్రాల రూపకల్పన ప్రక్రియ జరిగిందని, ఏ ఒక్క ఉపాధ్యాయుడో ఒంటరిగా కాకుండా అనేకమంది ఉత్తమ ఉపాధ్యాయులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాలను రూపొందించారని స్పష్టం చేశారు. ఎంపికైన మెరిట్, సెలక్షన్ లిస్టలను ఎవరైనా, ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకునేలా అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు తమ ప్రతిభపై ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం వారికి పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉపాధ్యాయ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అనవసర వివాదాల పట్ల ఆందోళన చెందకుండా రాబోయే పరీక్షలపైనే దృష్టి సారించాలని తమీమ్ అన్సారియా సూచించారు.

"మెగా డీఎస్సీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. ప్రశ్నపత్రం లీక్ అయ్యేందుకు అవకాశమే లేదు. అభ్యర్థులు కాపీ చేసేందుకు కూడా అవకాశం లేదు. పరీక్షల ఏజెన్సీగా టీసీఎస్ అయాన్ సెంటర్‌కు మంచి పేరుంది. టీసీఎస్ అయాన్ దేశంలోనే ప్రముఖమైన పరీక్షలు నిర్వహిస్తోంది. టీసీఎస్ అయాన్ ద్వారా ఇప్పటివరకు 15 కోట్లమంది పరీక్షలు రాశారు. మెగా డీఎస్సీని 24 రోజులపాటు నిర్వహించాం. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఇప్పటికీ మెరిట్ లిస్ట్ అందుబాటులో ఉంది. మెగా డీఎస్సీపై మాకు 32 వేల క్వెరీస్ వచ్చాయి. కోర్టుల్లో 335 కేసులు వేశారు. మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు ఆపాలని కోరుతున్నాం. డీఎస్సీలో ఎంపికైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పోస్టు రానివారు వచ్చే డీఎస్సీకి బాగా చదవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అక్టోబరులో మరో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. డిసెంబరులో డీఎస్సీ పరీక్ష ఉంటుంది. సోషల్ మీడియాలో వస్తున్న నిరాధార ఆరోపణలు నమ్మవద్దు. వచ్చే డీఎస్సీ పరీక్షలకు సిద్ధం కావాలని కోరుతున్నాం."




### అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా

మరోవైపు మెగా డీఎస్సీ–2025 నిర్వహణలో భాగంగా స్పోర్ట్స్ కోటా కింద చేపట్టిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) మేనేజింగ్ డైరెక్టర్ భరణి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో కూలంకషంగా పరిష్కరించిన తర్వాతే తుది జాబితాను రూపొందించామని ఆమె వెల్లడించారు.

సోషల్ మీడియాలో పిజారి ఇస్మాయిల్ భాషా, అన్వర్ భాషా అనే అభ్యర్థుల జూడో క్రీడా సర్టిఫికెట్లు నకిలీవంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఆ సర్టిఫికెట్లు ఆంధ్రప్రదేశ్ జూడో ఫెడరేషన్ ద్వారా అధికారిక గుర్తింపు పొందినవేనని, దీనిపై సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేయడం తప్ప గ్రీవెన్స్ ద్వారా ఎవరూ నేరుగా ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

### ఆ ఆడియో టేప్‌లపై ఇప్పటికే క్రిమినల్ కేసులు

కొన్ని క్రీడా సంఘాలు తమ అంతర్గత విభేదాలతో ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలను కూడా డీఎస్సీ ఎంపిక ప్రక్రియకు ఆపాదిస్తూ అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని ఎండీ ఆవేదన వ్యక్తం చేశారు. అసత్యాలు, పుకార్లతో ప్రచారంలోకి తెచ్చిన కొన్ని ఆడియో టేప్‌లపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు వేగవంతం చేశామని హెచ్చరించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు సర్టిఫికెట్లు ఇచ్చినట్లు ఇప్పటికైనా ఎవరైనా ఆధారాలతో నిరూపిస్తే, అటువంటి పత్రాలు జారీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎండీ భరణి స్పష్టం చేశారు.ఇచ్చినట్లు ఇప్పటికైనా ఎవరైనా ఆధారాలతో నిరూపిస్తే, అటువంటి పత్రాలు జారీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎండీ భరణి స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని 'అన్న క్యాంటీన్ల'కు నిధులు మంజూరు




'అన్న క్యాంటీన్' దీనికి పేద, ధనిక తేడా లేదు. ఆకలి మాత్రమే చూస్తుంది. అల్పాహారమైనా, భోజనమైనా రూ.5కే అందిస్తుంది. "రోడ్డు పక్క బంకులో టీ తాగాలన్నా రూ.10కి తక్కువ తీసుకోవడం లేదు, అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా మధ్యాహ్నం, రాత్రికి భోజనమైనా రూ.5కే ఇస్తున్నారు. నాణ్యమైన ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ దొరుకుతుంది?" అని అక్కడికొచ్చే వారంతా ముక్తకంఠంతో జై కొడుతున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు కొద్ది రోజుల్లోనే వారందరి ఆదరణ చూరగొన్నాయి. వీటి పుణ్యమా అని వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చేవారు, చిరు వ్యాపారులు, కార్మికులు, నిరుద్యోగులు, వలస కూలీలు ఇలా ఎందరో సంతృప్తిగా ఆరగిస్తున్నారు. అంతేగాక సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొనే విద్యార్థులకూ రూ.5కే కడుపు నిండుతోంది.

తాజాగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అన్న క్యాంటీన్ల'కు మరో శుభవార్త అందింది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో 70 అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలానికి నిధులను మంజూరు చేసింది. పేదలకు రాయితీతో కూడిన ఆహార సరఫరా మూడేళ్ల ఒప్పంద కాలానికి రూ.181.91 కోట్ల విడుదలకు అనుమతించింది. ఫిబ్రవరి, 2026 నుంచి మార్చి, 2029 వరకు ఈ మొత్తానికి పరిపాలనాపరమైన ఆమోదం లభించింది.

మూడేళ్ల ఒప్పంద కాలానికి రూ.181 కోట్లు : 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి – మార్చి, 2026 రెండు నెలలకు రూ. 9.18 కోట్లు, 2026–27 ఆర్థిక సంవత్సరంలో రూ. 57.51 కోట్లు, 2027–28 ఆర్థిక సంవత్సరానికి 57.69 కోట్లు, 2028–29 ఆర్థిక సంవత్సరానికి రూ. 57.51 కోట్లు మొత్తంగా రూ. 181.91కోట్లను దీని కోసం ఖర్చు చేయనుంది. హెచ్?కేఎం ఛారిటబుల్ ఫౌండేషన్ సంస్థ ఈ భోజనాల సరఫరాకు ముందుకు వచ్చిందని, బయోమెట్రిక్ ఆధారంగా రియల్ టైం టోకెన్ డేటాతో వారికి బిల్లుల చెల్లింపు చేయాలని మున్సిపల్ పరిపాలన శాఖ విడుదల చేసిన ఉత్తర్వులో పేర్కొంది.

పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు : కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. రోజూ వీటిలో మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. పూటకు రూ.5కే ఆహారం సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 70 మంజూరు చేసింది.

### రోజూ 2.10 లక్షల మంది భోజనాలు

వైఎస్సార్సీపీ ప్రభుత్వం కక్షగట్టి మూసివేసిన అన్న క్యాంటీన్లను కూటమి అధికారంలోకి వచ్చాక పునఃప్రారంభించింది. వీటి ద్వారా పేదలకు రూ.5కే భోజనం అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 8.80 కోట్ల మంది క్యాంటీన్లలో భోజనం చేశారు. 207 క్యాంటీన్ల ద్వారా రోజూ 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.54 లక్షలపైగా వ్యయం అవుతోంది. సబ్సిడీ కింద ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.243 కోట్లు ఖర్చు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసే క్యాంటీన్లపై సబ్సిడీ కింద ఏడాదికి రూ.58 కోట్ల వ్యయం కానుంది. భోజనాలు చేస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.54 లక్షలపైగా వ్యయం అవుతోంది. సబ్సిడీ కింద ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.243 కోట్లు ఖర్చు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసే క్యాంటీన్లపై సబ్సిడీ కింద ఏడాదికి రూ.58 కోట్ల వ్యయం కానుంది.

## జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది..

-మొదటిపేజీ తరువాయి

చీరాల నియోజకవర్గంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేతన్న సేవలో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్హులైన చేనేత కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందించారు. మొత్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం–– అభివద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని అడ్డుకునేలా జరుగుతున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని... ప్రజలు కూడా కుట్రలు పన్నే వారి నైజాన్ని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకునేలా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మరపురాని రోజుగా ఉండాలనే నేతన్న సేవలో... పథకాన్ని ప్రారంభించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు... చెప్పని వాటినీ అమలు చేస్తున్నామనడానికి నేతన్న సేవలో పథకమే నిదర్శనం. చేనేత కేవలం ఒక వత్తే కాదు... భారతీయ సంస్కతికి ప్రతీక. దేశం గర్వించే కళ చేనేత. మన రాష్ట్రం అనేక చేనేత కళలకు నిలయం. అలాంటి వర్గానికి ఆసరాగా ఉంటున్నాం. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడన, శ్రీకాళహస్తి, నరసాపురం... ఇలా రాష్ట్రంలో అనేక చేనేత ఉత్పత్తులు విశిష్ట గుర్తింపు పొందాయి. 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నేతన్న సేవ పథకమే కాదు... ఇప్పటికే నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం పని చేయడంతోపాటు... రక్షణ కల్పించేందుకు చట్టం చేస్తున్నాం. దీని కోసం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైంది. ఇక బీసీల సంక్షేమంలో భాగంగా వివిధ వర్గాలను అన్ని రకాలుగా అభివద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. "గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను నేరాలు, ఘోరాలు చేసే వ్యక్తుల్ని ప్రోత్సహిస్తూ కొందరు అభివద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. యాక్సిడెంట్ చేస్తే గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి... కానీ ఆధారాలు తారుమారు చేసేసి, వ్యక్తులను మార్చేసి కుట్రలు చేసి కేసు మాఫీ చేసేందుకు ప్రయత్నించారు. 44 ఏళ్ల వ్యక్తి చనిపోతే ఇబ్బందేమిటని మాట్లాడతారు. ఇదెక్కడి విడ్డూరం... ఇలాంటి వారిని ఏమనాలి..? పరామర్శల కోసం గంటల పాటు రోడ్లను నిర్బంధించి వెకిలి చేష్టలు చేస్తున్నారు. కార్యక్రమానికి మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## ఫుల్ రేంజ్ లో లోకేష్ పాలిటిక్స్

**విజయవాడ :** మంత్రి నారా లోకేష్.. ఫుల్ రేంజ్‌లో తన రాజకీయాలను విస్తరిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీపై ఆయ న పట్టు పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతున్నాయి. నియోజకవర్గాలు, జిల్లాలు.. ఇలా ఎక్కడ ఎప్పుడు ఏది అవసరమో గుర్తించి.. దానికి అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. ఒకవైపు పాలన చూసుకుంటూ.. మరోవైపు.. పార్టీ పనుల్లోనూ బిజీబిజీగా గడుపుతున్నారు. తాజాగా కర్నూల్లో నిర్వహించిన సమావేశం లోకేష్ దూకుడుకు పక్కా రియాక్షన్ ఇచ్చింది.=పార్టీ కార్యక్రమాలకు ఇటీవల కాలంలో దూరంగా ఉంటూ వచ్చిన వారు కూడా.. తాజాగా లోకేష్ వస్తున్నారని తెలిసిన వెంటనే నాయకులు క్యూకట్టారు. అప్పటి వరకు ఉన్న విభేదాలను కూడా కొందరు నాయకులు దూరం పెట్టి చేతులు కలిపారు. లోకేష్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భేషజాలకు పోకుండా చేతు లు కలిపారు. ఇది.. పార్టీలో ఐక్యతకు నిదర్శనంగా మారిందని సీనియర్లు చెబుతున్నారు. నిజానికి కొన్నాళ్లుగా కర్నూలు తమ్ముళ్ల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ం. నిజానికి టీడీపీలో తరం మారుతున్న సంధికాలంలో నాయకుల పరిస్థితి.. అధిష్టానం ఆలోచనలు వంటివి ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. చంద్రబాబుకు లోకేష్‌కు మధ్య వ్యత్యాసం.. దూకుడు వంటివి నాయకుల మధ్య ఆలోచనలను మారుస్తున్నాయి. చంద్రబాబు అయితే.. చెప్పింది వింటారు.. బుజ్జగిస్తారు.. సమయం ఇస్తారు.. అనే భరోసా ఉంటుంది. దీంతో తప్పులు చేసిన నాయకులు కూడా వివరణ, విచారణలతో ఏదో ఒకరకంగా బయట పడుతున్నారు.కానీ, లోకేష్ విషయానికి వస్తే.. ఆయన దగ్గర ఇలాంటి కుదరడం లేదు. దీనికి అనేక ఉదాహరణలు కూడా ఉన్నాయి. మైలవరం నుంచి పెనమలూరు వరకు.. పలు నియోజకవర్గాల్లో చోటు చేసుకున్న వివాదాలను లోకేష్ తనదైన శైలిలో పరిష్కరించారు. ఆయనేమీ సాగదీత ధోరణికి చాన్స్ ఇవ్వరు. ఫటాఫట్.. అన్నట్టు గా నాయకులతో మొహంమీదే మాట్లాడేస్తున్నారు. దీంతో నాయకుల మధ్య ఐక్యత పెంచేందుకు.. పార్టీని లైన్‌లో పెట్టేందుకు ఈ పరిణామాలు దోహదపడుతున్నాయి. ఇదే ఇప్పుడు కర్నూలులో నాయకులు తిరిగి కలుసుకునేందుకు అవకాశం కల్పించిందని అంటున్నారు.

## భువనేశ్వరి ఆగ్రహం...

**తిరుపతి :** నారా భువనేశ్వరి గత మూడు రోజుల నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే నారా భువనేశ్వరి ఎప్పుడూ రాజకీయాలు మాట్లాడరు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు దాదాపు నాలుగు సార్లు ఎన్నికయినప్పటికీ నారా భువనేశ్వరి పాలన వ్యవహారాల్లోనూ, రాజకీయాల్లోనూ ఆమె జోక్యం కనపడదు. కేవలం కుటుంబ బాధ్యతలతో పాటు తాను నిర్వహిస్తున్న హెరిటేజ్ వంటి పరిశ్రమలకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే చూస్తున్నారు. నారా భువనేశ్వరి పక్కా బిజినెస్ ఉమెన్. అయితే ఎన్నికల సమయంలో మాత్రం కేవలం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. అంతే తప్ప ఎటువంటి రాజకీయ వ్యవహారాలను నారా భువనేశ్వరి పట్టించుకోరు... నారా భువనేశ్వరిలో కోపం కనిపించదు. మృదుస్వభావి. అందరినీ నవ్వుతూ పలకరిస్తారు. అమ్మగా ఆమెను ఆప్యాయతను పంచుతారు. అలా చంద్రబాబుతో సమానంగా కుప్పం నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యారు. నారా భువనేశ్వరి మాత్రమే కాదు లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి కూడా రాజకీయాలను అస్సలు పట్టించుకోరు. వారు కుటుంబం, వ్యాపారాలకే పరిమితమై హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అలాంటి నారా భువనేశ్వరి కి కోపం వచ్చింది. ఒక్కసారిగా ఆవేదన ఉప్పొంగింది. కుప్పం నియోజకవర్గం పర్యటనలో ద్రౌపది చిత్రపటాన్ని చూసి నారా భువనేశ్వరి భావోద్వేగానికి గురయ్యారు. కుప్పం పర్యటనలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నారా భువనేశ్వరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనను అసెంబ్లీలో అవమానించారని... అసెంబ్లీలో తనను నిండు సభలో అవమానించారని, ఆ సంఘటన మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణాన్ని తలపించిందని కంటతడి పెట్టుకున్నారు. కౌరవులు సభలో ద్రౌపదిని అవమానించినట్టుగానే, గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం తన చరితను హేళన చేశారని మండిపడ్డారు. తన భర్తకు తానేంటో తెలుసునని, తన భర్త చంద్రబాబుకు బాగా తెలుసునని , ఏ మహిళపై వ్యక్తిగత విమర్శలు చేసే హక్కు ఎవరికీ లేదని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పోరాటాలు ఎవరిపై చేయాలన్నా చేసుకోవచ్చు కానీ, ఇళ్లలోని స్త్రీలను లాగి అవమానించడం అత్యంత హేయమని ఆవేదన వెలిబుచ్చారు. మగ అహంకారంతో గత ప్రభుత్వంలో వ్యవహరించి తనను హేళన చేయడాన్ని ఆమె గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఇది రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

## వీర మహిళలకు పెద్ద పీట....

**కాకినాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీ పదవుల్లోనూ, ఇకపై ప్రభుత్వ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా పార్టీ పదవులపై కసరత్తుచేస్తున్న పవన్ కల్యాణ్ జనసేనలో మహిళలకు ప్రాధాన్యత తక్కువగా ఉందని గుర్తించారు. అలాగని జనసేనలో మహిళనేతలకు కొదవలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక మహిళకు మాత్రమే అవకాశం ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కొందరికి కట్టబెట్టినా వారు పెద్దగా హైలెట్ కాలేదు. అందుకే ఈసారి పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు తెలిసింది. నేతలు ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడం పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది. అదే మహిళలయితే పార్టీ కోసం, తన మాటకు కట్టుబడి నియోజకవర్గంలో పనిచేస్తారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినా, ముందుగా పార్టీ పదవుల్లో వారికే అగ్రతాంబూలం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు.

# టీ.డీ వ్యాక్సిన్ వేయించుకోండి ఆరోగ్యంగా ఉండండి

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మల్లేష్ పిలుపు**

**-శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో వ్యాక్సినేషన్ పరిశీలన**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 7

డిఫ్తీరియా, టెటనస్ వంటి వ్యాధులు రాకుండా టీ.డీ (౧.ఐ) వ్యాక్సిన్ దోహదపడుతుందని, అర్హులైన విద్యార్థులందరూ టీకా వేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మల్లేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. స్థానిక వైద్య సిబ్బంది కళాశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థిని, విద్యార్థులకు టీ.డీ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, అనంతరం విద్యార్థులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నతనంలో వేసుకునే వ్యాక్సిన్లతో పాటు వయస్సుకు తగినట్లుగా టీ.డీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మాధవ, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఆశా వర్కర్ నరసమ్మ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయం.. సంక్షేమమే లక్ష్యం!



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 07 మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీ డి. అగ్రహారం గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. బ్రహ్మంగారిమఠం మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కానాల మల్లికార్జున రెడ్డి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కూటమి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ తోకల రామచంద్ర, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు

**-చౌడమాంబా నమోస్తుతే**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన ఆషాఢ మాసము నాలుగవ శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష పూల తులసి మాల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల నరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు. ప్రత్యేకించి ఆషాఢ మాసము మూడవ శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నపుడు శు క్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము, ప్రతీ పౌర్ణమి రోజున సాయంత్రము ఆలయ ప్రాకారోత్సవము జరుగును. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయుట జరుగుతుందని తెలిపారు. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

**-గాలి హరిప్రసాద్**

**-జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం**

**-- చేనేత వస్త్రాల వినియోగానికి ప్రజలకు పిలుపు**



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 :

రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి చేనేత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా రూ. 179 కోట్ల వ్యయంతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఈ నిర్ణయం నేతన్నల జీవనోపాధికి భరోసానిచ్చి, వారి కుటుంబాల్లో కొత్త ఆశలు నింపుతుందని అన్నారు. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వివరించారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా నేతన్నలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలి

**-రెడ్డి సమాజాన్ని నిర్లక్ష్యం చేయడం ఇక చెల్లదు!లి**

**-కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి**




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7

రాష్ట్రంలో రెడ్డి సమాజానికి న్యాయంగా అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆశించిన స్థాయిలో అమలు కాకపోవడం అత్యంత ఆందోళనకరమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, రెడ్డి కార్పొరేషన్‌కు మాత్రం ఇప్పటివరకు చైర్మన్‌ను నియమించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, దానికి నాయకత్వం ఇవ్వకుండా నిర్వీర్యంగా ఉంచడం వల్ల వేలాది మంది అర్హులైన విద్యార్థులు, రైతులు, యువత, మహిళలు ప్రభుత్వ సహాయానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన రెడ్డి సమాజాన్ని ఇకపై నిర్లక్ష్యం చేయడం ఎవరికీ మంచిది కాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రెడ్డి కార్పొరేషన్‌కు సమర్థుడైన చైర్మన్‌ను నియమించి పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రారంభించాలి. ఆర్ సి డి ఎస్ ప్రధాన డిమాండ్లురెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలి. కార్పొరేషన్ ద్వారా నిరుపేద రైతులు, విద్యార్థులు, మహిళలు, యువతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలి. రెడ్డి సమాజానికి పిలుపుమన హక్కులను మనమే కాపాడుకోవాలి. మన ఐక్యతే మన బలం. వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి, రెడ్డి సమాజ అభివృద్ధి కోసం అందరం ఒకే వేదికపైకి రావాల్సిన సమయం ఆసన్నమైంది. మనం ఎవరికి వ్యతిరేకం కాదు; కానీ మన హక్కులను విస్మరించే విధానాలను మాత్రం ప్రశ్నిస్తాం. న్యాయం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా పోరాడతాం. ప్రభుత్వం వెంటనే స్పందించి రెడ్డి కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరసనలు, వినతిపత్రాలు, ధర్నాలు, ప్రజాస్వామ్య ఉద్యమాల ద్వారా మా డిమాండ్‌ను మరింత బలంగా వినిపిస్తాం. "రెడ్డి కార్పొరేషన్ మా హక్కు.. వెంటనే చైర్మన్‌ను నియమించాలని-- యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డిజాతీయ అధ్యక్షుడు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ డిమాండ్ చేశారు

# నీటి నిల్వలను నివారిద్దాం -- డెంగ్యూ, మలేరియాను అరికడదాం

**-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7

పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన "ఫ్రైడే -- డ్రైడే" కార్యక్రమంలో భాగంగా పులివెందుల అర్బన్ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే, లార్వా గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, మంచినీటి డ్రమ్ములు, కూలర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు , పూల కుండీలు తదితర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చేసే దోమలు లార్వాగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి కుటుంబం వారానికి ఒకరోజు తప్పనిసరిగా "డ్రై డే" పాటించి, నీరు నిల్వ ఉండే పాత్రలను పూర్తిగా ఖాళీ చేసి శుభ్రపరచి బాగా ఆరబెట్టాలని సూచించారు. రాత్రివేళల్లో దోమతెరలు లేదా దోమ నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, గోమిలమ్మ, ఆశా కార్యకర్త పద్మావతి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పోలవరంపై మోడీ ప్రభుత్వ వైఖరి మోసం తులసిరెడ్డి

**-45.72 మీటర్ల పూర్తి ఎత్తుతోనే నిర్మించాలని డిమాండ్**



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7:

పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బచావత్ ట్రిబ్యునల్ అవార్డు, కేంద్ర జల సంఘం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్లు (150 అడుగులు) ఎత్తులో నిర్మించాలని నిర్ణయించారని గుర్తుచేశారు. ఆ ఎత్తులోనే 194.60 టీఎంసీల నీటి నిల్వ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం 41.15 మీటర్లు (135 అడుగులు) వరకు మాత్రమే నీటి నిల్వకు కేంద్రం ఆమోదం తెలిపిందని, దీంతో కేవలం 119 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి ఎత్తుతో నిర్మిస్తేనే 7.20 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, 10.13 లక్షల ఎకరాల స్థిరీకరణ, 540 గ్రామాలకు తాగునీరు, విశాఖపట్నం నగరం, ఉక్కు కర్మాగారానికి నీటి సరఫరా, 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి, గోదావరి--కృష్ణా నదుల అనుసంధానం వంటి లక్ష్యాలు నెరవేరతాయని వివరించారు. 45.72 మీటర్ల ఎత్తులో పూర్తి నిర్మాణం, పునరావాసం కోసం అదనంగా రూ.32 వేల కోట్లు అవసరమవుతాయని, ఆ భారం తగ్గించుకునేందుకే కేంద్రం మొదటి దశ పేరుతో 41.15 మీటర్లకే పరిమితమైందని విమర్శించారు. విభజన చట్టం ప్రకారం పూర్తి స్థాయిలో పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

### ఏనుగుల బీభత్సంపై ప్రభుత్వం స్పందించాలి


అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గత ఐదు రోజులుగా ఏనుగులు పంటలు, మామిడి తోటలు, మోటార్లు, పైపులు ధ్వంసం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తులసిరెడ్డి అన్నారు. ప్రభుత్వం తక్షణమే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### వైసీపీ దీక్షా శిబిరంపై దాడి ఖండనీయం

విజయవాడలో వైసీపీ నిరాహార దీక్ష శిబిరంపై టిడిపి శ్రేణులు దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని తులసిరెడ్డి విమర్శించారు. ఇటువంటి ఘటనలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.

# చెదరని బంధమై నిలిచిన ప్రేమ' (పుస్తక సమీక్ష)

'కమల్' అనే కలం పేరుతో తెలుగు, హిందీ భాషల్లో పలు పత్రికల్లో కవితలు, కథలు , వ్యాసాలు రాస్తూ... ప్రత్యేకంచి తెలంగాణ ఉద్యమ సమయంలో పొడుస్తున్న పొద్దులి అనే తొలి కవితా సంకలనంతోనే తనకంటూ ఓ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు కమలేకర్ నాగేశ్వర్ రావు గారు. కమలేకర్ గారి ప్రతిభ గురించి 2008లోనే వనపర్తిలో టీచర్ ట్రైనింగ్ కాలేజీలో విన్నాను. కానీ వీరితో నా తొలి పరిచయం 2013లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో జరిగింది. మరో శిక్షణ కార్యక్రమంలో కమలేకర్ గారితో పది రోజుల ప్రయాణంలో వారిలోని ఏకాగ్రత, కష్టపడే గుణం నాకు అవగతమయ్యాయి. బహుశా ఇవియే వారికి కీర్తినందిస్తున్నాయని తెలుపుతూ.. ఇక కమలేకర్ గారి ప్రస్తుత నవల చెదరని బంధం (ఓ ప్రేమ కథ) నాలుగు సంవత్సరాల క్రితం కదిలించే వార్త దినపత్రికలో ప్రతి ఆదివారం ఒక ఎపిసోడ్ గా ప్రచురితమై అందరి మన్ననలు పొందిన కథ. కథ పూర్తి వివరాల్లోకి వెళితే...అప్పుడప్పుడే జీవితాన్ని నిర్మించుకునే క్రమంలో రెండు పడవలపై ప్రయాణమన్నట్టు -- ఒకవైపు ప్రేమ, మరోవైపు కెరీర్ -- రెండింటినీ హ్యాండిల్ చేయడం కష్టమే. ఒకవైపు తల్లి లేని రాధాకృష్ణ, అప్పుడప్పుడే అనారోగ్యానికి గురవుతున్న తండ్రి. ఎంత ప్రతిభ ఉన్నా ఇంటి పరిస్థితులు చదువు నుంచి దూరం లాగేస్తుంటే, తప్పని పరిస్థితుల్లో చదువును మానేసి తండ్రి వైద్య ఖర్చుల కోసం పెయింటింగ్ పనికి వెళ్తాడు. తొలిసారి మురికి బట్టలతో ఇంటికి వచ్చిన కొడుకును చూసి తండ్రి దుఃఖించిన తీరు మనల్ని కదిలిస్తుంది. నాన్న అనారోగ్య పరిస్థితిపై అందరూ సానుభూతి చూపేవారే కానీ సాయం చేసే చేతులు లేవక్కడ. ఇటువంటి పరిస్థితుల్లో రాధా నాన్న మిత్రుడు ప్రభు అంకుల్, మణి ఆంటీ చేసిన సాయం, ఇచ్చిన ధైర్యం మెచ్చుకోదగినవి. రెండవసారి అనారోగ్యానికి గురైన తండ్రిని చూడడానికి వచ్చిన వారిలో ఒకరు అక్కడే ఉండి సేవలు చేస్తుంటే, ఆమె పినతల్లి అని తెలిసి "ఇన్ని రోజుల తర్వాత మా ఇంట్లోకి అమ్మ వచ్చింది" అని సంతోషించి అమ్మగా స్వీకరించిన రాధాకు అమ్మ ప్రేమ దొరకకపోగా, పైగా మరింత వివక్షకు గురవుతాడు. అస్వస్థతగా ఉన్న తండ్రిని, ఇష్టమైన చదువును, కలల మరదలు కృష్ణవేణిని వదిలి హైదరాబాద్ వెళ్తాడు. అక్కడ కూడా పెయింటింగ్ పనిలో కుదిరిన సంఘటన రచయితలోని మొండితనం, పట్టుదల, జీవితం పట్ల స్పష్టమైన లక్ష్యాన్ని మనకు స్ఫూర్తినిస్తాయి. అక్కడ అనూహ్యంగా చిన్నప్పటి నుంచి కలిసి ఆడిపాడిన కృష్ణవేణి కలవడం, ఆమె సహాయంతో చదువును మళ్లీ పట్టాలెక్కించి ముందుకు వెళ్లే క్రమంలో సహవిద్యార్థిని దివ్య స్నేహం కూడా కథలో మరో మలుపు. చిన్నచిన్న అనుమానాలు, అవమానాలు ఎదుర్కొన్న రాధా చివరికి తన జీవితంలోని రెండు లక్ష్యాల్లో ఒకటైన ఉద్యోగం సాధించి, రెండవ లక్ష్యమైన మరదలితో పెళ్లి చేసుకోవాలని కలలు కంటున్నప్పుడు, అనూహ్యంగా ఆకాశ్ రూపంలో మరదలు దూరమవడం కథలో అతిపెద్ద విషాదం. గుప్పెడంత గుండెల్లో సంద్రమంత ప్రేమను దాచి,కృష్ణవేణి ధ్యాసలో ఒంటరిగా కాలం గడుపుతున్న రాధకృష్ణను,అనుకోకుండా ఒక పెళ్ళిలో కృష్ణవేణి కలవడం,ఆ తర్వాత అతని జీవితాన్ని మార్చడం అనేది.. ప్రేమకై,ప్రేమ పేరుతో హత్యలు, ఆత్మహత్యలు చేసుకుంటున్న నేటి యువతకు సరైన నిర్దేశం చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. నవల రాయడం అంటే ఎంతో సమయం, సహనం ఉండాలి. రచయితకు తొలి నవల అయినప్పటికీ వారి భాషా ప్రయోగం, పాత్రల కల్పన,కథను నడిపిన తీరు ప్రశంసనీయం. మొత్తానికి ఆద్యంతం ట్విస్టులతో, మలుపులు తిరిగిన లిచెదరని బంధం (ఓ ప్రేమ కథ) నవల రచయిత కమలేకర్ నాగేశ్వర్ రావు గారికి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకొస్తున్న శుభతరుణాన వారికివే నా అభినందనలు.




**-- గౌస్ పాష**

**కవి, రచయిత, విమర్శకులు**

**నాగర్ కర్నూల్ జిల్లా.**

**9010727424.**

**పుస్తకం పేరు. చెదరని బంధం(ఓ ప్రేమ కథ)**

**రచయిత. కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

**పేజీలు. 120**

**వెల. 160/-**

**అమెజాన్ లో లభ్యం.**

# లయోలా డిగ్రీ కళాశాలలో స్టార్టప్, ఇంక్యుబేషన్ అవగాహన కార్యక్రమం

పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 7:

పులివెందులలోలయోలా డిగ్రీ కళాశాల లో శుక్రవారం విద్యార్థుల్లో వ్యవస్థాపక దృక్పథం, ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిపై అవగాహన కల్పించే లక్ష్యంతో స్టార్టప్ ఓ ఇంక్యుబేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఫా. ఎల్. జోజి రెడ్డి ఎస్.జె. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లోక్‌నాథ్ కోఆర్డినేటర్ వసుంధర ,హెచ్‌ఆర్ ఉదయ్ అడ్మినిస్ట్రేటర్ సురేష్ మార్కెటింగ్ నాగార్జున ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఫా. ఎల్. జోజి రెడ్డి ఎస్.జె. మాట్లాడుతూ, విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో వ్యవస్థాపకులుగా ఎదిగి ఉద్యోగాలను సృష్టించే దిశగా అడుగులు వేయాలని సూచించారు.లోక్‌నాథ్స్టార్టప్‌ల అభివృద్ధిలో ఇంక్యుబేషన్ కేంద్రాల ప్రాముఖ్యత, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, మెంటారింగ్, ఫండింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. వసుంధర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, సురేష్ మార్కెటింగ్, బ్రాండింగ్, వ్యాపారాభివృద్ధిపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. వన చిన్నప్ప ఎస్.జె., IQAC కోఆర్డినేటర్ ఎం. రమణ రెడ్డి, ≡×ఎ కోఆర్డినేటర్ బి. సుజిత్ కుమార్, స్టూడెంట్ అంబాసిడర్లు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# కొండారెడ్డి కాలనీలో మురికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

**-జనసేన పార్టీ డిమాండ్**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7

పులివెందుల పట్టణంలోని 1వ వార్డు పరిధిలో ఉన్న కొండారెడ్డి కాలనీలో తీవ్రంగా ఉన్న మురికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జనసేన పార్టీ రాయలసీమ ప్రోగ్రామ్ కమిటీ కో-కన్వీనర్ వెన్నపూస భరత్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ తను జాకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిలిచిపోవడం వల్ల ప్రస్తుతం ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని,మురికి నీరు నిలవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అధికారులు తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డి.యస్.పి.ప్రసాద్,గ్యారేజ్ బాబావల్లి, హితీస్ రాయల్, సురేష్ చంద్ర, కులాయప్పలతో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం- ఎల్నీనో ఉపశమనం కార్యక్రమం

**-మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి**






పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7

రైతన్న మీకోసం-ఎల్నినో ఉపశమనం కార్యక్రమం శుక్రవారం పులివెందుల మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉలిమెల్ల గ్రామ రైతులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు స్వల్పకాలిక రకాలను మరియు వర్షాభావ పరిస్థితుల్లో తట్టుకునేందుకుచిరుధాన్యాలు ,కందులు, మినుములు సాగు చేయాలని రైతులు సూచించారు అదేవిధంగా రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు అదేవిధంగా ప్రతి రైతు ఏపీ ఎమ్స్ యాప్ ను ను తప్పనిసరిగా ఆండ్రాయిడ్ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకొని ఎప్పటికప్పుడు వ్యవసాయ సమాచారాన్ని పొందాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కందులు మినీ కిట్స్ ప్యాకెట్లను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రామిరెడ్డి రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శకమైన సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలి

**-జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ**
**-మత్తు పదార్థాల నిర్మూలన పై నిత్యం చర్చ జరగాలి --**
**-అబ్కారి శాఖ సీఐ చెన్నారెడ్డి**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7


మార్గదర్శకమైన సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలి అని జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ పిలుపునిచ్చారు. పులివెందులలోని స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ అనిత అధ్యక్షతన, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన -- సామాజిక, నైతిక అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సానుకూల, మార్గదర్శకమైన మార్పు తీసుకురావడం చదువు తోనే సాధ్యం అని ప్రతి ఒక్కరు ఉన్నత చదువు లతో ఉత్తమ పౌరులు గా ఉన్నత శిఖరాలను చేరుకుని నవ సమాజం వైపు సమాజాన్ని తీసుకు వెళ్లే దిశగా ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండాలని అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అబ్కారి శాఖ సీఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాలపై అవగాహన ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర సామాజిక ఉద్యమంగా కొనసాగాలని అన్నారు. గ్రామాలు, కాలనీలు, విద్యాసంస్థలు, కుటుంబాల్లో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై నిరంతరం చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు మరియు అబ్కారి శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, యువతను మత్తు వ్యసనాల బారిన పడకుండా కాపాడటం సమాజం ముందున్న అత్యవసర బాధ్యత అని అన్నారు. సేవాసమితి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, చర్చా వేదికలు నిర్వహించి మత్తు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో "మత్తుకు నో చెప్పండి -- భవిష్యత్తుకు అవును చెప్పండి", "దేశ భవిష్యత్ యువతదే -- మత్తు రహిత సమాజమే లక్ష్యం" అనే నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినతి పై మంత్రి సానుకూల స్పందన హర్షం వ్యక్తం చేసిన ఆప్టికల్ అసోసియేషన్

కదిలించే వార్త ధర్మవరం ఆగస్టు 7 ధర్మవరం పట్టణంలో లెన్స్‌కార్ట్ షోరూమ్ ఏర్పాటుకు సం బంధించి విషయంపై అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య ఓ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు ధర్మవరంలోని స్థానిక ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాల జీవ నోపాది. పై కార్పొరేట్ సంస్థల ప్రవేశం వల్ల కలిగే ప్రభావంపై తమ ఆందోళనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక చిన్న వ్యాపారులు, ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిని స్వీకరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, సంబంధిత అంశాన్ని పరిశీలించి చట్టబద్ధమైన పరిధిలో తగిన చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తామని



హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.మంత్రి స్పందనపై ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, వామపక్ష పార్టీలు, కార్మిక, విద్యార్థి మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు , విద్యార్థి, కార్మిక, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు, ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ఆప్టికల్ వ్యాపారులు, ఉద్యోగులు మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వైసీపీ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన నూర్ భాషా దూదేకుల సంఘీయులు..




పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 7

వైయస్సార్సీపీ అధినేత వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వై. ఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ అవకతవకల పై దగా పడ్డ యువతకు మద్దతుగా పులివెందులలో చేపట్టిన వైస్సార్సీపీ పార్టీ చేపట్టిన 2 వ రోజు రిలే నిరాహార దీక్షలో తొండూరు,చక్రాయపేట మండల నాయకులకు మద్దతుగా పులివెందుల నూర్ భాషా దూదేకుల రాష్ట్ర మాజీ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్ మరియు పులివెందుల తాలూకా నూర్ భాషాదూదేకుల సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో పులివెందుల నూర్ భాషా దూదేక సంగీయులు చింతకుంట బాబు చింతకుంట బాదుల్లా లోమడ రాజబాబు మురాయి చింతల బాబా ఫక్రుద్దీన్ కోడిగుడ్ల సంపత్ చంద్రగిరి రజాక్ యూత్ లీడర్ అనీఫ్ మరియు నూర్భాస దూదేకుల సంఘీయులు నాయకులు మహిళలు సభ్యులు భారీగా కదిలివచ్చి సంఘీభావానికి మద్దతు తెలిపారు.

# మెగా డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు

**-నిబంధనల ప్రకారం పారదర్శకంగా భర్తీ ప్రక్రియ చేపట్టాలి**
**-డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు**
**- వైఎస్ఆర్సిపి తొండూరు మండల యువ నాయకులు చిన్న ఎరికల రెడ్డి**



తొండూరు కదిలించే వార్త ఆగస్టు 7

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్ఆర్సిపి తొండూరు మండల యువ నాయకులు చిన్న ఎరికల రెడ్డి స్పష్టం చేశారు. వైకాపా అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో రెండో రోజు రిలే నిరాహార దీక్ష లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాడికి చిన్న ఎరికల రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అనేక అవకతవకల కారణంగా వేలాది మంది అభ్యర్థులు నష్టపోయారని ఆరోపించారు. మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు రావాల్సిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, నియామక ప్రక్రియపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు కొనసాగుతాయని, యువత హక్కుల పరిరక్షణ కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని యాడికి చిన్న ఎరికల రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# రైతన్న మీకోసం ఎల్నీనో క్యాంపెయిన్ కార్యక్రమం

**-మండల వ్యవసాయ అధికారి**



సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 7

సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం గ్రామంలో జరిగినటువంటి రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ఎల్నీనో సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించడం జరిగింది, వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో రైతులు విత్తన గుళికలు ద్వారా కందులు విత్తుకోవచ్చు అని వర్షం పడినప్పుడు అవి మొలక వస్తాయి అని తెలపడం జరిగింది. విత్తన గుళికలు తయారీ విధానం పై రైతులకు డెమో చూపించి తయారు విధానమును వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవి రామానుజన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అభిలాష్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది అలాగే రైతులు పాల్గొనడం జరిగింది

# చేనేత రంగానికి చేయూతనివ్వాలి.

**-బిజెపి నాయకులు పిలుపు.**

తిరుపతి రూరల్ కదిలించే 7 ఆగస్టు

తిరుపతిలోస్థానికంగా తయారయ్యే చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే కుదేలవుతున్న చేనేత రంగం వృద్ధి చెందుతుందని బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు.. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి నాయకులు స్థానిక గాంధీ రోడ్ లోని గ్రామఉద్యోగ్ ఖాది బండారు నందు చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేనేత రంగానికి చేయూతనివ్వాలన్న సంకల్పంతో చేనేత వస్త్రాలు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏ వన్ మస్తాన్, ఏరియా స్వామి రామ్ కుమార్, దుకాణ యజమాని వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి -- న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు

## - వైఎస్ఆర్సిపి తొండూరు మండల యువ నాయకులు ఆది కేశవ రెడ్డి



పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 7

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్ఆర్సిపి తొండూరు మండల యువ నాయకులు ఆది కేశవ రెడ్డి స్పష్టం చేశారు. వైకాపా అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , తొండూరు మండల ఇన్చార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్ర రెడ్డి నాయకత్వంలో పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో రెండో రోజు రిలే నిరాహార దీక్ష లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది కేశవ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అనేక అవకతవకల కారణంగా వేలాది మంది అభ్యర్థులు నష్టపోయారని ఆరోపించారు. మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు రావాల్సిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, నియామక ప్రక్రియపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతూ సంవత్సరాలుగా కష్టపడిన నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. పారదర్శకత, నిష్పాక్షికతతో నియామకాలు చేపట్టాల్సిన ప్రభుత్వం అభ్యర్థుల సందేహాలకు సమాధానం చెప్పడంలో విఫలమైందన్నారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సూచించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు కొనసాగుతాయని, యువత హక్కుల పరిరక్షణ కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కంచర్ల ఆది కేశవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదు.. తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

## -వేంపల్లె ప్రాజెక్ట్ స్థాయిలో తల్లిపాల వారోత్సవాలు

## -క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించాలి: సీడీపీఓ వి. సునీత



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 :

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వేంపల్లి సభాభవనంలో ఐసీడీఎస్ వేంపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ వి. సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పులివెందుల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి. వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ వి. సునీత మాట్లాడుతూ, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (2023--24) గణాంకాల ప్రకారం పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించే వారి సంఖ్య పెరిగినప్పటికీ, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించే విషయంలో ఇంకా ఆశించిన స్థాయికి చేరలేదన్నారు. ఆరు నుంచి ఎనిమిది నెలల పిల్లలకు అనుబంధ పోషకాహారం అందించే శాతం పెరిగినా, మూడు కీలక సూచికల్లో ఏదీ 75 శాతం దాటలేదని పేర్కొన్నారు. అందువల్ల అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తల్లులకు తల్లిపాల ప్రాధాన్యంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, తల్లిపాలకు సృష్టిలో ఎలాంటి ప్రత్యామ్నాయం లేదని, ప్రతి శిశువుకు కనీసం రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలను అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మించవచ్చన్నారు. ప్రతి కుటుంబం తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. పూర్వజ మాట్లాడుతూ, శిశువు పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీబాడీలు సమృద్ధిగా ఉంటాయని, అందువల్ల పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీహెచ్వో వెంకటరత్నం, హెల్త్ సూపర్వైజర్ అర్చన దేవి, ఎంపీహెచ్వో ఏ. తులసమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, సుభద్ర, అసీన, శ్రావణి, భారతితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తూ, శిశు ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాలే ఉత్తమ ఆహారమని నిపుణులు వివరించారు.

# ఎల్నినో ప్రభావంపై రైతులకు శాస్త్రీయ దిశానిర్దేశం

## -వేంపల్లి మండలంలో శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పర్యటన.. పంటల పరిశీలన

## -వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే సాగు విధానాలపై రైతులకు అవగాహన







వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 :

ఎల్నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులకు శాస్త్రీయ సలహాలు అందించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం--ఏరువాక కేంద్రం ఊటుకూరు (కడప), వ్యవసాయ కళాశాల బద్వేలు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేంపల్లి మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లి, కత్తలూరు గ్రామాల్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. వి. శిల్పకళ మాట్లాడుతూ వేరుశనగ, పత్తి పంటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు అవసరమైన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, మందుల వినియోగం, పోషక ద్రావణాల పిచికారీపై రైతులకు వివరించారు. ఎల్నినో పరిస్థితుల్లో పంటలు ఒత్తిడిని తట్టుకునేలా 19:19:19 లేదా 13:0:45 ద్రావణాలను ఒక శాతం మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు.ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. కృష్ణప్రియ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని, తేమను సంరక్షించేందుకు మల్చింగ్ విధానాలను అనుసరించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కంది, ఆముదం, కొర్ర వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించారు. అలాగే బిందు సేద్యం, డ్రిప్ ఇరిగేషన్, నీటి కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ "రైతన్న మీకోసం--ఎల్నినో ప్రభావం నివారణ కార్యాచరణ ప్రణాళిక"పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానశాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. మానస నిమ్మ, అరటి పంటల్లో చీడపీడలు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన శాస్త్రీయ చర్యలను వివరించారు.పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో పశుగ్రాస కొరతను అధిగమించేందుకు పాతర గడ్డి నిల్వ చేసుకోవాలని, పశువుల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. నందిపల్లి వి.ఎల్.ఓ బి. సుమతి ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత్తల బృందం పత్తి, వేరుశనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సందేహాలకు శాస్త్రీయ సమాధానాలు అందించారు. రసం పీల్చే పురుగుల నివారణ, పోషక యాజమాన్యం, ఎల్నినో ప్రభావాన్ని తగ్గించే సాగు విధానాలపై ప్రత్యక్షంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు కలిపి 120 మందికి పైగా పాల్గొన్నారు.


# ఆర్జీయూకేటీ యూజీ అడ్మిషన్లకు ముగింపు

## -ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్తో 105 సీట్లు భర్తీ

## -క్రీడా కోటాలో 20 సీట్లు మాత్రమే మిగులు.. ఎస్ ఏ ఏ పి మెరిట్ జాబితా రాగానే ప్రవేశాలు



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 :రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూజీ ప్రవేశాల ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఫేజ్--×ఎ ఫైనల్ కౌన్సెలింగ్తో నాలుగు క్యాంపస్లలో మిగిలి ఉన్న మొత్తం 105 సీట్లు పూర్తిగా భర్తీ అయినట్లు రాక్ వ్యాలీ క్యాంపస్ పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్ వెల్లడించారు.ఈ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్తో నాలుగు క్యాంపస్లలోని సాధారణ ప్రవేశాల సీట్లన్నీ పూర్తిగా భర్తీ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం క్రీడా కోటా కింద నాలుగు క్యాంపస్లలో మొత్తం 20 సీట్లు (ప్రతి క్యాంపస్కు ఐదు చొప్పున) మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. ఈ సీట్లను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ నుంచి మెరిట్ జాబితా అందిన వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.ఫైనల్ కౌన్సెలింగ్కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. దీంతో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూజీ ప్రవేశాల ప్రక్రియ విజయవంతంగా ముగిసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాశ్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాక్ వ్యాలీ క్యాంపస్ పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ (అకాడమిక్స్) డి. రమేశ్ కైలాశ్, డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్ జి. వెంకటేష్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శరవణ కుమార్, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు బి. లింగమూర్తి, జ్ఞానవెంకట్, ఐటీ ఇన్ఫ్రా కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు ఓబయ్య, కొనప్ప, రాము, సురేంద్ర, పెద్దన్న, కార్తీక్, కళ్యాణ్ చక్రవర్తి, గురుమూర్తి, పీఆర్వో డాక్టర్ తిరుపతి రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి

## -నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 7 ఆగస్టుతిరుపతి నియోజకవర్గంలోపారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. 167- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో బి.ఎల్.ఓ.లు, సూపర్వైజర్లకు మరియు అడిషనల్ ౠజు=ౘండ లకు డ్రాఫ్ట్ రోల్ తరువాత చేయు కార్యాచరణపై కచ్చపి ఆడిటోరియం లో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ముసాయిదాకు ముందు కాలంలో, 2025 తుది ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాతో మ్యాప్ చేయడం జరిగిందని తెలిపారు. మ్యాపింగ్ కాని మరియు తార్కిక వ్యత్యాసాల వర్గం కిందకు వచ్చే ఓటర్ల విచారణల కోసం వేర్వేరు షెడ్యూల్ తేదీలను నిర్ణయించామని తెలిపారు. ఓటర్ల విచారణ, హాజరు నమోదు, పత్రాలను అప్లోడ్ చేయడం వంటి అంశాలపై దీూాలకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నాణ్యతను తనిఖీ చేయడం మరియు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రతి ఓటరుకు మంచి నాణ్యత గల ఫోటోను సమర్పించడం. పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం లో అడిషనల్ ఏఈఆర్వో లు అమరయ్య, సురేష్ బాబు, శ్యాంసుందర్, ఈడిటి సుధాకర్ నాయక్, ఏఈఆర్వో లు, బి.ఎల్.ఓ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

## -వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7:

విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, ఉన్నత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు.విద్యార్థుల హాజరు, విద్యా పురోగతి, సెమిస్టర్ పరీక్షల ఫలితాలు, క్రమశిక్షణ, కళాశాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై తల్లిదండ్రులతో అధ్యాపకులు విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ఇంటి వద్ద కూడా వారి చదువుపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ప్రిన్సిపాల్ సూచించారు.అలాగే కళాశాలతో తల్లిదండ్రులు నిరంతరం అనుసంధానంగా ఉంటూ విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలని, భవిష్యత్తులో నిర్వహించే ప్రతి సమావేశానికి తప్పనిసరిగా హాజరై తమ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలని డా. కె. ఉషశ్రీ కోరారు.ఈ సమావేశంలో అధ్యాపకులు నాగేంద్ర, డా. సతీష్, కుమార్ రాజా, మసూద్, రాజా రెడ్డి, బాబు రవిచంద్ర, పీడీ తేజేంద్ర, ప్రసాద్, వినోద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశంలో తల్లిదండ్రులు విద్యార్థుల చదువుకు సంబంధించిన పలు సూచనలు, అభిప్రాయాలను అధ్యాపకులతో పంచుకున్నారు.

# అంబేద్కర్ గురుకులంలో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం





తొండూరు కదిలించే వార్త ఆగస్టు 7


తొండూరు మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ, 6వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి. ఉషారాణి శుక్రవారం తెలిపారు.5వ తరగతిలో ఓసీ విభాగంలో ఒక సీటు, ఎస్టీ విభాగంలో రెండు సీట్లు, ఎస్సీ విభాగంలో 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని, అలాగే 6వ తరగతిలో ఎస్సీ విభాగంలో 6 సీట్లు, ఎస్టీ విభాగంలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9704550129 నంబర్ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ వి. ఉషారాణి తెలిపారు.

# శ్రీకృష్ణదేవరాయల సేవలు చిరస్మరణీయం

కడప ఆగస్టు 7 కదిలించే వార్తతెలుగు జాతి గర్వించదగిన మహారాజు శ్రీకృష్ణదేవరాయల పాలన, సాహిత్య సేవలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.శ్రీకృష్ణదేవరాయల జయంతి/స్మరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి, కళలు--సాహిత్య ప్రోత్సాహానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సగినాల శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముగ్గురాల్ల అమరప్ప, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు హరిప్రసాద్, జనసేన నాయకులు జి.వి. రమణ, కొండయ్య, మస్తాన్ రాయల్, మహేష్ బాబు, సురేష్, దాస్, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, ఆదిలక్ష్మి, విజయ్ కుమార్ టీచర్, తదితరులు పాల్గొన్నారు.



# కమల్ అమృత్ వాణి-220



క్షమాశీలః సదా పూజ్యో న క్రోధవశో నరః ।
క్షమయాబద్ధతేప్రేమ క్రోధేన భిద్యతే హృదమ్॥ తాత్పర్యం.
క్షమించగలిగే హృదయం ఎల్లప్పుడూ పూజనీయం.
కోపం క్షణికమైనదైనా, దాని ప్రభావం దీర్ఘకాలం ఉంటుంది.
క్షమతో పలికిన మాట బంధాలను కాపాడుతుంది .ప్రతీకారం శత్రుత్వాన్ని పెంచుతుంది.
క్షమ మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.
సహనం గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. క్షమాశీలిఅందరి గౌరవాన్ని పొందుతాడు.
క్షమాగుణమే మానవత్వానికి మహాభూషణం.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# డీఎస్సీపై వైసీపీ నిరసనలు సిగ్గుచేటు:

## -ఆప్కాఫ్ ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్




కడప ఆగస్టు 7 కదిలించే వార్తడీఎస్సీ నిర్వహణ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ఎలాంటి అభ్యంతరాలు లేకపోయినా వైసీపీ నిరసనలు చేపట్టడం సిగ్గుచేటని ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్ విమర్శించారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో డీఎస్సీ నిర్వహించి 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని, దీంతో నిరుద్యోగుల్లో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారు.డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా నీట్ పేపర్ లీక్ అంశాన్ని ఆధారంగా చేసుకుని వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆరోపించారు. డీఎస్సీపై వైసీపీ ఎమ్మెల్సీ కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అభ్యంతరాలను తిరస్కరించిందన్నారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నిరసనలు చేస్తోందని, జగన్ ఆదేశాలతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి విధానాల వల్ల పరిశ్రమలు రాకుండా, యువతకు ఉద్యోగ అవకాశాలు దూరం చేసే కుట్ర జరుగుతోందని అన్నారు.రాష్ట్ర ప్రజలు వాస్తవాలను గుర్తించి వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని యాటగిరి రాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూరి, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే శ్రీశైలం డ్యాం నుండి బ్రహ్మ సాగర్ కు నీటిని వదిలి బద్వేలు పోరుమామిళ్ల చెరువులను నింపాలి.

## -బద్వేల్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

## -- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్




కడప ఆగస్టు 7 కదిలించే వార్తబద్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం సందర్భంగా ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పాలకుల నిర్లక్ష్యం కారణంగా బద్వేలు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక వెనుకబాటుకు గురైందని బద్వేల్ అభివృద్ధికి నిధులు సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్లెబరేషన్ త్వరలో ఉద్యమ కార్యచరణ చేపట్టడం ఉన్నదని దీనికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.బ్రహ్మసాగర్‌కు శ్రీశైలం డ్యాం నుంచి వెంటనే నీటిని విడుదల చేసి బద్వేల్, పోరుమామిళ్ల చెరువులను నింపాలని, నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సాధించేందుకు త్వరలో రైతాంగ చైతన్య యాత్రలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి. చంద్రమోహన్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

# గండి గురుకుల పాఠశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -- ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్

కడప ఆగస్టు 7 కదిలించే వార్త

వైఎస్సార్ కడప జిల్లా చక్రాయపేట మండలంలోని గండి గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని సైన్స్ ఉపాధ్యాయుడు జావీద్ తీవ్రంగా కొట్టి గాయపరిచిన ఘటన అత్యంత దారుణమైనది, ఖండనీయమైనదని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ ఎస్ యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ కడప జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ శారీరక దాడి కారణంగా విద్యార్థి స్పృహ కోల్పోయినట్లు వస్తున్న సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతరం జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేయకుండా ఇతర కారణాలు చెప్పి పాఠశాలకు పిలవడం కూడా బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థులపై శారీరక శిక్షలు చట్టరీత్యా నిషేధించబడ్డాయని, విద్యార్థులకు సురక్షితమైన, భయరహితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం పాఠశాల యాజమాన్యం బాధ్యత అని గుర్తుచేశారు. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం ప్రభుత్వ పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందన్నారు.ఈ ఘటనపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో నిష్పాక్షికంగా, సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధిత విద్యార్థికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండయ్య.కడప నగర అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర. జస్వంత్. ప్రవీణ్. వంశీ తదితరులు పాల్గొన్నారు.




# డ్రోన్ బీట్‌తో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా

## -వేంపల్లె పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రోన్ పర్యవేక్షణ.. నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

## -బహిరంగ మద్యం సేవనం, జూదం, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణను మరింత పటిష్ఠం చేసే దిశగా వేంపల్లి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్‌పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు వేంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని హనుమాన్ జంక్షన్, క్రిస్టియన్ కాలనీ, కడప రోడ్డు, రెడ్డయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రోన్ బీట్ నిర్వహించారు.డ్రోన్ కెమెరాల సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, జూదం నిర్వహించడం, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర చట్టవిరుద్ధ చర్యలను గుర్తించి అరికట్టే లక్ష్యంతో ప్రత్యేక నిఘా చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను డ్రోన్ ద్వారా నిశితంగా పరిశీలిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు గమనించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్న పోలీసులు, పట్టణంలో భద్రతను మరింత బలోపేతం చేయడానికి డ్రోన్ బీట్‌లను తరచూ నిర్వహిస్తామని తెలిపారు. నేరాల నివారణతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే ఈ ప్రత్యేక నిఘా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.



# ఫోక్ సో కోర్టు లో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష

## ....1000 రూపాయలు జరిమానా...





కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 07


ముద్దాయి అయిన సయ్యద్ తాజుద్దిన్,( 22) సంవత్సరాలు, తండ్రి అజ్మత్ ఉల్లా వికలాంగుల కాలనీలో నివాసం అంటూ బెల్దారి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ ముద్దాయి 14 సంవత్సరాల వయస్సు గల బాధిత బాలిక ను సదరు బాలిక మేకలకు మేపుకోవడానికి అని బయటకు వచ్చే సమయంలో తన సెక్సువల్ కోరికలు తీర్చమని అడుగుతూ సదరు బాలిక ను ఇబ్బంది పెడుతూ, ఒప్పుకోకపోతే నీ అంతు చూస్తానని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపణ. బాధితురాలి తండ్రి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా అప్పటి 2023 లో అప్పటి కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య కేసు నమోదు చేసి విచారించి ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు విచారించడం జరిగింది. మరియు విచారించి ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది.ఈ కేసును కడప ఫోక్ షో కోర్టు న్యాయమూర్తి విచారణ చేసి సాక్షులను విచారించి ముద్దాయి పై నేరం చేసినట్లు నిరూపణ కావడంతో న్యాయమూర్తి ఎం ఏ సోమశేఖర్ ముద్దాయి కి 03 సంవత్సరములు జైలు శిక్ష మరియు 1000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడమైనది.అలాగేఈ కేసు దర్యాప్తు చేసి కోర్ట్ నందు చార్జిషీటు ఫైల్ చేసిన అప్పటి కమలాపురం చిన్న పెద్దయ్య ఈ కేసులో ప్రాసిక్యూషన్ వారి తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఏపీపీ కొమ్మినేని వేణు గోపాల్ , సాక్షులను కోర్టులో సక్రమంగా హాజరు పరిచిన ముద్దాయి లకు శిక్ష పడడానికి కారణమైన ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ , సిఐ మోహన్ ,ప్రస్తుత ఎస్సై ఏ విద్యాసాగర్,కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది ఏఎస్ఐ నాగేంద్ర,కమలాపురం పిఎస్ కోర్టు కోర్టు యు సుబ్బరాయుడు లను అభినందించినారు.

# కోవిడ్‌కు ముందు ఆగే రైళ్లు - మళ్లీ ఆపాలి

## ....సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని డీఆర్ఎం చంద్రగుప్తా హామీ

## ....రైల్వే సమస్యపై డీఆర్ఎం తో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..





కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 07

అనంతపురం జిల్లా గుంతకల్ రైల్వే డివిజన్ కార్యాలయంలో రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) చంద్రగుప్తాను శుక్రవారం కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కమలాపురం రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కోవిడ్-19 మహమ్మారికి ముందు కమలాపురం రైల్వే స్టేషన్‌లో ఆగిన అన్ని రైళ్లను యథావిధిగా తిరిగి నిలిపివేయాలని కోరుతూ డీఆర్ఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమలాపురం, కాజీపేట, మైదుకూరు, బద్వేల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, ముఖ్యంగా రైతులు తిరుపతి, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల పరంగా కూడా రైళ్ల నిలుపుదల లేకపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతోందని తెలిపారు. గతంలో కోవిడ్‌కు ముందు కమలాపురం స్టేషన్‌లో ఆగిన ప్రతి రైలును మళ్లీ నిలిపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని డీఆర్ఎం చంద్రగుప్తా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాష. దివాకర్ రెడ్డి. పాలగిరి సుబ్బారెడ్డి. రైలు నిలుపుదల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# షణ్ముఖుడి సన్నిధిలో.. భక్తి పారవశ్యం!

## -శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగా ఆడికృత్తిక పూజలు..

## .....భారీగా తరలివచ్చిన భక్తులు



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 07

కమలాపురం మండలం పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో ఆడికృత్తిక పూజలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక అలంకరణ, కలశ స్థాపన, క్షీరాభిషేకం, కావడి సేవ, కాలసర్ప హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు, పుణ్యభూమి చారు ట్రస్ట్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని నెమలి వాహనంపై ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఆడికృత్తిక పర్వదినం కావడంతో కమలాపురం మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అరుదైన షణ్ముఖ రూపం.. క్షేత్రానికి ప్రత్యేకతశ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు అరుదైన షణ్ముఖ రూపంలో వెలసి ఉండటం ఈ క్షేత్రానికి ప్రధాన విశేషమని భక్తులు చెబుతున్నారు. ఆరు తలలతో షణ్ముఖ రూపంలో స్వామివారు కొలువుదీరి ఉండటం అత్యంత విశిష్టమని పేర్కొంటున్నారు.అభిషేక సమయంలో నీలిరంగులోకి.. భక్తుల విశ్వాసంస్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించే సమయంలో ఆవుపాలు విగ్రహంపై పడగానే స్వామివారి రూపం నీలిరంగులోకి మారడం ఇక్కడి ప్రత్యేక విశేషంగా భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు, స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించేందుకు ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ రామాపురం పుణ్యక్షేత్రానికి వస్తుంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.దోష నివారణ స్వామిగా భక్తుల నమ్మకంశ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సకల దోషాలను తొలగించే దైవంగా భక్తులు కొలుస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తే కుటుంబంలో శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.ఈ క్షేత్రంలో సుమారు 1,500 సంవత్సరాలుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు కొలువై ఉన్నారని పురాణాలు, పండితులు చెబుతున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. స్వామివారి దర్శనంతో తమ కోరికలు నెరవేరినట్లు పలువురు భక్తులు తమ అనుభవాలను వెల్లడించారు.ఆడికృత్తిక పూజా కార్యక్రమాల్లో పుణ్యభూమి చారు ట్రస్ట్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆశాలకు 10వేల నుండి 26 వేలకు వేతనం పెంచాలి.

**-ఉద్యోగ భద్రత కల్పించాలి.**
**-సెలవులు మంజూరు చేయాలి.**
**-18వ తేదీ ధర్నాను జయప్రదం చేయండి.**
**-రాష్ట్ర అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ పిలుపు.**

కడప ఆగస్టు 7 కదిలించే వార్త

కార్మికులకు కనీస వేతనం 26, వేలుచెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 18వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కడపలో శుక్రవారం స్థానిక హోఛిమిన్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల వేతనాలను సవరించి 15 సంవత్సరాలు అయినదని ప్రతి ఐదు సంవత్సరములకు వేతనాలు పెంచాల్సి ఉండగా 2011లో నిర్ణయించిన వేతనాలనే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు పని భారం ఎక్కువైంది పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని అన్నారు. 300 శాతం నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. 72 షెడ్యూల్లో పనిచేసే కార్మికులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరములకు పెంచి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇదివరకు ఇచ్చిన గ్రాడ్యుటి జీవోను అమలు చేయాలని సర్వీసులో మరణించిన ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్




అయిన వారికి గ్రాడ్యుటి మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసులో మరణించిన ఆశా కార్యకర్తల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఆశా ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కరోనా, లెప్రసీ అలవెన్స్ తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ ,కోశాధికారి అమ్ములు, ఉపాధ్యక్షులు టి అనసూయ, కే .వరలక్ష్మి పి అనిత,బి.నారాయణమ్మ ఎ.మంజుల, పి.నిర్మల బి. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీలో అన్యాయం - లోకేష్ రాజీనామా చేయాలి: వైకాపా

**-డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరుతో మోసం - రిలే దీక్షలో వైకాపా ఆగ్రహం**
**-జగన్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు న్యాయం - శశికాంత్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 7మెగా డీఎస్సీలో యువకులకు అన్యాయం జరిగిందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డీవీ శశికాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.పులివెందులలో వైకాపా ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ దీక్షలో తొండూరు, చక్రాయపేట మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన అధ్వానంగా ఉందన్నారు. కష్టపడి చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్పోర్ట్స్ కోటా పేరుతో వారికి నచ్చిన వారికి నియామకాలు ఇచ్చారని ఆరోపించారు. పాత జీవోలను తొలగించి కొత్త జీవోలు సృష్టించి తమకు తొత్తులుగా పనిచేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు.ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి రూ.3000, ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తేనే యువకులకు న్యాయం జరుగుతుంది అని స్పష్టం చేశారు.కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లేటప్పుడు సూపర్ సిక్స్ పథకాలు, పెండింగ్





పనులు, కొత్త పెన్షన్ల గురించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, కొంగనపల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు.


# రోడ్డుపై విస్తరించిన ముళ్లపొదలు.. రైతులు, వాహనదారులకు నిత్య అవస్థలు

**-చింతలమడుగుపల్లె--వెలమారపల్లి రహదారిపై ప్రమాదకర పరిస్థితి**
**-మలుపుల్లో కనిపించని దారి.. ప్రమాదాలపై ఆందోళన -- వెంటనే తొలగించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 7 :



వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె మార్గం గుండా నేలవరం తాండా నుంచి వెలమారపల్లి వరకు ఉన్న తారు రహదారిపై కంపచెట్లు, ముళ్లపొదలు విపరీతంగా పెరిగి రహదారిపైకి విస్తరించాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా చింతలమడుగుపల్లె నుంచి బొగ్గులొంక వైపు ఉన్న పొలాలు, తోటలకు వెళ్లే దారిలో కూడా ముళ్లపొదలు గుబురుగా పెరిగి ప్రయాణానికి అడ్డంకిగా మారాయి. ముఖ్యంగా మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల ముప్పు నెలకొంది. ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజూ పొలాలకు వెళ్లే రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తరలించడం,



కూలీలను తీసుకెళ్లడం, తిరిగి తీసుకురావడం వంటి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ముళ్లపొదలు మరింత విస్తరించడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు, కంపచెట్లను తొలగించి రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

తిరుపతి కదిలించే వార్త 7 ఆగస్టు తిరుపతిలోని

శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం ఆడికృత్తిక పర్వదినం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి విశేష స్నపన తిరుమంజనంఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా విశేష అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం మూలమూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం తిరువీధుల్లో స్వామివారి దివ్య విహారంసాయంత్రం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ఈ తిరువీధి ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.



# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం



నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.


### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్హైజర్ అనే కంపెనీ సౌండ్ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ను భారత్లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్ను ప్రవేశపెట్టారు.

హై (20 ), మీడియం (17 ), లోసైండ్ (10 ) ఫిల్టర్లతో ఇవి అందుబాటు లో

# రెండవ రోజు ముగిసిన నిరాహారదీక్షలు...











అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 07 :విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు దీక్షలో కూర్చున్న వైఎస్ఆర్‌సీపీ మహిళా, విద్యార్థి, ఇంటలెక్చువల్ ఫోరమ్, సాంస్కృతిక, డాక్టర్స్ వింగ్, వాలంటీర్, పంచాయతీ రాజ్, వికలాంగుల విభాగం మరియు గ్రీవిన్స్ సెల్ విభాగాల నాయకులతో పాటు 14వ డివిజన్ నుండి 23 డివిజన్ వరకు గల నాయకులు, ఏ.నారాయణపురం గ్రామ పంచాయతీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు యువత, నిరుద్యోగులు శుక్రవారం సాయంత్రం జ్యూస్ త్రాగి దీక్షను విరమింపజేశారు. సందర్భంగా దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అనంత అభినందించారు.

## విజయవాడలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి తమ కుమారుడు, కుమార్తెల వివాహానికి ఆహ్వానించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం







అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 07 :

విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి యువ 5నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల నాగరాజు కుమారుడు, గుమ్మనురు జయరాం కుమార్తె వివాహం ఆగస్టు 30న జరగనున్న నేపథ్యంలో వివాహ ఆహ్వాన పత్రికనుమంత్రి నారా లోకేష్ కి అందజేసి, కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన నారా లోకేష్ వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుంది వైసీపీ తీరు

**వైసీపీ రిలే దీక్షలపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం**

**అర్బన్ టీడీపీ కార్యాలయంలో 53వ ప్రజా దర్బార్ కార్యక్రమం**

**ప్రజలతో ఓపిగ్గా మాట్లాడి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మీ దీక్షల్లో కనీసం 10మంది నిరుద్యోగులు, విద్యార్థులను చూపించాలని సవాల్**




అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 07 :

వైసీపీ నేతల వ్యవహార తీరు.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుందని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎద్దేవా చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన 53వ ప్రజా దర్బాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో ఓపిగ్గా మాట్లాడి అర్జీలు స్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 52ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో 1246అర్జీలు వస్తే...96మినహా అన్నింటికీ పరిష్కారం చూపించామన్నారు. వైసీపీ చేసిన పాపానికి టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి కూడా తగిన పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. అలాగే 6వేల మందికి ఇళ్ల నిర్మాణాలు చేస్తామని ఆలమూరు, కొడిమి, ఉప్పరపల్లి ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. అయితే వాటిలో ఒక్కటి కూడా పూర్తి చేయకుండా డబ్బు కాజేశారని ఆరోపించారు. ఇప్పుడు ఆ లబ్ధిదారులు కొత్త ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని.. ఆ ఇళ్లు కూడా రాలేదన్నారు. అందుకే వాటి కూడా పరిష్కారం చూపిస్తున్నామన్నారు. మరోవైపు ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకు ఏమీ లేక మెగా డీఎస్సీ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారన్నారు. ఢిల్లీలో విద్యార్థులు ఆందోళన చేస్తే వారిని చూసి ఇక్కక వైసీపీ నాయకులు బయటకొచ్చారన్నారు. అక్రమాలపై ఆధారాలు చూపాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరితే.. ఒక్కరు కూడా ముందుకు రారన్నారు. పైగా రోజుకో కార్యక్రమం చేస్తూ ఇప్పటికే ఉద్యోగాలు సాధించిన వారిని అవమానిస్తున్నారన్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న రిలే దీక్షల్లో కనీసం 10మంది నిరుద్యోగులు, విద్యార్థులను చూపించాలని సవాల్ విసరారు. అక్కడ ఉన్నదంతా రాజకీయ నిరుద్యోగులు, రేపు రాజకీయంగా పదవులు కావాలనుకునే వారు, రౌడీషీటర్లేనంటూ దగ్గుపాటి విమర్శలు చేశారు.. ప్రభుత్వంపై బురద జల్లేందుకు 16వేల మంది జీవితాల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరుకు వ్యతిరేకంగా 16వేల మంది కర్నూల్ లో నిరసన తెలియజేస్తున్నారన్నారు. వైసీపీ ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకుండా ఇలాగే వ్యవహరిస్తే ఆ 11సీట్లు కూడా ఉండవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్, అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ దేవేంద్రప్ప, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బెస్త పవన్ కుమార్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు..... జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 07 :

అనంతపురం నగరంలోని ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నాయక్ నగర్, మంగళ వారి కాలనీ, రెండవ రోడ్డు, వినాయక నగర్, శ్రీనివాస్ నగర్ లలోని ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన,, పరిశుభ్రత, ఎలక్ట్రానిక్ రికార్డుల నిర్వహణ, ప్రజలకు సంతృప్తికర సేవలు అందే విధంగా తీసుకుంటున్న చర్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రో గులకు వైద్యులు, సిబ్బంది సేవలు సంతృప్తికర స్థాయిలో అందించాలని ఆయన కోరారు. రోగులు చికిత్సల అనంతరం ఆనందంగా వెళ్లే రీతిలో ప్రతి ఒక్కరు మానవత జోడించి వైద్య సేవలు అందించాలని ఉద్బోధించారు.ఆరోగ్య కేంద్రాల్లో లభించే సేవల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం పెంపొందాలని ఆయన సూచించారు. ఏ రకమైన అలసత్వం గుర్తించినా, సేవల్లో ఆలస్యం జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రెండేళ్లలో రాయలసీమ ప్రగతి వైసీపీ కనిపించడం లేదా

**మీ ఫ్యాక్షన్ చేస్తే.. మేము సీమను అభివృద్ధి చేస్తున్నాం**

**ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**22వ డివిజన్ బుడ్డప్పనగర్ లో డోర్ టూ డోర్ కార్యక్రమం**

**రానున్న మూడేళ్లలో సీమ రూపురేఖలు మారుతాయన్న దగ్గుపాటి**

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 07 :

రాయలసీమ ప్రాంతంలో వైసీపీ హయాంలో ఫ్యాక్షన్ జరిగితే.. రెండేళ్ల కూటమి పాలనలో ప్రగతి వైపు వెళ్తోందని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 22వ డివిజన్ బుడ్డప్పనగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దేవేంద్రప్పతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాజేంద్ర మున్సిపల్ స్కూల్ వద్ద ఎమ్మెల్యేకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆయన కూటమి నాయకులతో ఇంటింటికీ వెళ్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు, నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగితే..ఈ రెండేళ్లలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క అర్బన్ నియోజకవర్గంలోని రూ.1290కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం రూ.200కోట్లు రోడ్లు, డ్రైన్ల కోసమే ఖర్చు చేశామన్నారు. రెండేళ్లలో రూ.7కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేసినట్టు



తెలిపారు. 5ఏళ్ల వైసీపీ పాలనలో కోటి రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. జగన్ రెడ్డి 10లక్షలకోట్లు అప్పులు పెట్టి పోయినా.. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంతో పాటు లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతం గత వైసీపీ పాలనలో వెనుకబాటుకు గురైందన్నారు. హార్టీకల్చర్ హబ్ కోసం 40వేల కోట్లు కేటాయించారని.. పీపీపీ మోడల్లో 60వేల కోట్లు తెస్తున్నారన్నారు. రెండేళ్లలో ప్రఖ్యాత కంపెనీలు వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయన్నారు. రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక హబ్‌గా మారుతోందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, రాయల్ ఎన్‌ఫీల్డ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ గ్రూప్ వంటి ఎన్నో ప్రముఖ గ్లోబల్ మరియు జాతీయ కంపెనీలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. సోలార్, విండ్ ప్లాంట్లు భారీగా వస్తున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ అభివృద్ధి అని..రానున్న మూడేళ్లలో రాయలసీమ రూపురేఖలు మారుతాయని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, క్లస్టర్ ఇంచార్జ్ సాకే లక్ష్మీనరసింహ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, డైరెక్టర్లు బొమ్మినేని శివ, పరమేశ్వర్, 22వ డివిజన్ నాయకులు పుల్లన్న, జైభున్ని, కట్టుబడి బాబాజీ, యమున, వంశీ టిడిపి నాయకులు రమాదేవి, సుజాతమ్మ, మారుతికుమార్ గౌడ్, సున్నం శ్రీనివాసులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710